జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు : 14






2 లో..

జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి పటిష్ట భద్రత

## వేగం కాదు... భద్రత ముఖ్యం..!

ప్రమాదాల నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

మిర్యాలగూడలో త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

అరైవ్ -అలైవ్ పోగ్రాం లో ఎమ్మెల్యే బిఎల్ఆర్



2 లో..

### రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పట్టిష్ట బందోబస్తు

# ఏర్పాటు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

హుజూర్ నగర్, (ప్రజా జ్యోతి): రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. నేడు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం మట్టపల్లి వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ...మిగతా 2లో



### 5 రోజుల పని దినాలు అమలు చేయాలంటూ బ్యాంకు ఉద్యోగుల ధర్నా




మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి ): ఇచ్చిన మాట ప్రకారం ఐదు రోజుల పని దినాలను కచ్చితంగా అమలు చేయాలంటూ గురువారం పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదుట ఆల్ ఇండియా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు ధర్నా కార్యక్రమంనిర్వహించారు. డిమాండ్ నెరవేర్చని క్రమంలో ఈనెల 27న దేశవ్యాప్తంగా సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదులు, జీవన్, ప్రసాదరావు, బ్యాంక్ మేనేజర్లు శ్రీ హర్ష,మనోజ్ కుమార్, వరప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడలో ఊపందుకున్న

# మున్సిపల్ ఎన్నికల జోరు

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వంసిద్ధమవుతున్న వేళ.. ఎన్నికల తేదీ ప్రకటించకపో యినప్పటికీ.. .రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రేడ్ -1 మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడ లో ప్రధాన రాజకీయ పక్షాలు ఎన్నికల వ్యూహాలకు పదును పెట్టాయి... ఎలాగైనా మున్సిపల్ పీఠాన్నిదక్కించుకునేందుకు కాంగ్రెస్,బిఆర్ఎస్ లు పోటాపోటీగా రాజకీయ సమీకరణాలను చేపట్టాయి

వ్యూహాలకు పదును పెడుతున్న రాజకీయ పార్టీలు

రిజర్వేషన్ల తారు మారుతో గెలుపు గుర్రాలకై వేట

నాయకుల చుట్టూ బారులు కడుతున్న ఆశావాహులు

అభ్యర్థుల ప్రకటనతో కొన్ని వార్డుల్లో ముందస్తు ప్రచారాలు



2 లో..

# జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి పటిష్ట భద్రత

### జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

**పాలకవీడు, జనవరి 22(ప్రజా జ్యోతి)**

జాన్ పహడ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఉత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు, దర్గాను సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నాము అని తెలిపినారు, సోదరభావం తో కలిసిమెలిసి ఉత్సవం నిర్వహించుకోవాలని కోరినారు. దర్గా, వాహనాల పార్కింగ్ స్థలాలు, ఉత్సవ ప్రాంతంలోకి వచ్చిపోయే మార్గాలు లను పరిశీలించడం జరిగినది. ఉత్సవ ప్రాంతంలో 65 సీసీ కెమెరాలతో ఉత్సవం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది అని అన్నారు. వాహనాలు రద్దీ వల్ల భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేస్తూ, పార్కింగ్ పాయింట్ లు ఏర్పాటు చేయడం జరిగినది, భక్తులకు ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పిస్తూ బందోబస్తు నిర్వహించాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు పర్యవేక్షణకు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ని నియమించడం జరిగినది అని తెలిపినారు.ఎస్పి తో పాటు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ ఐ కోటేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(మొదటి పేజీ తరువాయి)

ఎస్పీ కే నరసింహతో కలిసి గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డయాస్, ప్రముఖులు, ఇతరుల సీటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎల్ఈడీ ల ఏర్పాటు, డయాస్ పక్కనే వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు సంబంధించిన శిలాఫలకాల ఏర్పాట్లు పరిశీలించారు. రాష్ట్ర గవర్నర్ కు ఇచ్చే పోలీస్ గౌరవ వందనం, వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేస్తున్న స్టాల్స్, దేవాలయంలో డెకరేషన్ తదితర అన్ని ప్రదేశాలను కలెక్టర్ , ఎస్ పి లు తనిఖీ చేయడమే కాకుండా అధికారులు, సిబ్బందికి తగు సూచనలను జారీ చేశారు. గవర్నర్ రాక సందర్భంగా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, గవర్నర్ మట్టపల్లి వచ్చినప్పటినుండి తిరిగి వెళ్ళిపోయే వరకు అన్ని సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాగా రాష్ట్ర గవర్నర్ మట్టపల్లి సందర్శన సందర్భంగా హుజూర్ నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 126 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయానికి, కోదాడలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న జవహర్ నవోదయ విద్యాలయ భవనానికి, కోటి రూపాయల వ్యయంతో మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న డార్మెటరీ, కిచెన్ షెడ్, తాగునీటి ట్యాంకుకు, అలాగే మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, పిపిజిఐ షెడ్డు, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా దేవాలయ ఆవరణలో వ్యవసాయ, పౌరసరఫరాలు, ఉద్యాన, డిఆర్డిఏ ,విద్య, నీటిపారుదల, గృహ నిర్మాణ శాఖలు ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ ను రాష్ట్ర గవర్నర్ సందర్శించనున్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అధికారులు, ఆర్డీవోలు, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

# వేగం కాదు... భద్రత ముఖ్యం..!

### ప్రమాదాల నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

### మిర్యాలగూడలో త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు అరైవ్ -అలైవ్ ప్రోగ్రాం లో ఎమ్మెల్యే బిఎల్ఆర్




**మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి )**

:ప్రయాణంలో వేగం కంటే భద్రత ముఖ్యమని, ప్రమాదాల నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. గురువారం రోడ్డురవాణా, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అలైవ్ -అరైవ్ కార్యక్రమాన్ని స్థానిక ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని పలు కాలేజీలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు, ఆటో డ్రైవర్లు,ఆర్టీసీ,లారీ అసోసియేషన్ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు లతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు భద్రంగా ఇల్లు చేరుకోవాలని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ య్యాయని, వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నార న్నారు.రోడ్డునిబంధనలపై అవగాహన పెంచుకోవా లన్నారు. తప్పనిసరిగా హెల్మెట్లు వాడాలని కోరారు. గతంలో నియోజకవర్గం లో సుమారు 22 వేల హెల్మెట్లను బి ఎల్ ఆర్ బ్రదర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశామని, కొద్ది రోజుల క్రితం 500 హెల్మెట్లు అందించామని అన్నారు. మహాశివరాత్రి నాటికి మరిన్ని హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పట్టణంలోని ట్రాఫిక్ ను నియంత్రించేందుకు త్వరలోనే సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యువత మద్యానికి డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను ఆగం చేసుకోవద్దని, ఆ మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురి కావద్దని హితవు పలికారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారిలో యువత ఉండటంశోచనీయమన్నారు. మైనర్లు వాహనాలు నడప రాదన్నారు. మద్యం సేవించి, ర్యాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని కోకారు. వాహనంపై బయటకు వెళ్ళినప్పుడు తమ వెనక ఒక కుటుంబం ఉందని మరిచిపోవద్దన్నారు. నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ విషయాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలన్నారు.అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్లకార్డులు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ చంద్రశేఖర్ గౌడ్,ఎ ఎం వి ఐ అలీమ్, సిఐలు నాగభూషణరావు, జె సోమనరసయ్య, పి ఎన్ డి ప్రసాద్, ఎస్సైలు లక్ష్మయ్య, సైదిరెడ్డి, శ్రీనివాసులు, పోలీస్, రవాణాశాఖ,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఊపందుకున్న మున్సిపల్ ఎన్నికల జోరు

### వ్యూహాలకు పదును పెడుతున్న రాజకీయ పార్టీలు

### రిజర్వేషన్ల తారు మారుతో గెలుపు గుర్రాలకై వేట

### నాయకుల చుట్టూ బారులు కడుతున్న ఆశావాహులు

### అభ్యర్థుల ప్రకటనతో కొన్ని వార్డుల్లో ముందస్తు ప్రచారాలు

**మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వంసిద్ధమవుతున్న వేళ.. ఎన్నికల తేదీ ప్రకటించకపోయినప్పటికీ...రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రేడ్ -1 మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడ లో ప్రధాన రాజకీయ పక్షాలు ఎన్నికల వ్యూహాలకు పదును పెట్టాయి... ఎలాగైనా మున్సిపల్ పీఠాన్నిదక్కించుకునేందుకు కాంగ్రెస్,బిఆర్ఎస్ లు పోటాపోటీగా రాజకీయ సమీకరణాలను చేపట్టాయి.ప్రధానంగా ఆయా వార్డులలో ప్రజాధరణ పొందిన నాయకులను రిజర్వేషన్లకు అనుకూలంగా ఎంపిక చేస్తున్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి ఆపై ఎమ్మెల్యే స్థానం కోల్పోయిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఎలాగైనా పురపీఠం దక్కించుకొని పరువు నిలుపుకోవాలన్న కసి తో ముందస్తు వ్యూహాలతో వెళ్తున్నారు.ఆయన అమెరికా నుండి రాకకు ముందే కుమారుడు సిద్ధార్థ ను రంగంలోకి దింపి కాంగ్రెస్ నాయకత్వం పై విమర్శనస్త్రాలు సంధిస్తూ పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపేలా చూశారు. విదేశాల నుండి తిరిగి వచ్చిన వెంటనే బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి,ఇప్పటికే కొన్ని వార్డులలో అభ్యర్థులనూ ఖరారు చేశారు.చైర్మన్ పీఠం జనరల్ మహిళకు రిజర్వేషన్ కావడంతో ఆయన కోడలును బరిలో దించేందుకు సిద్ధమైనట్లు జోరుగా ప్రచార ఊపందుకుంది.ముందస్తుగా కేటాయించిన వార్డు సభ్యులు ఆయా వార్డులలో అప్పుడే ప్రచారాలునిర్వహిస్తున్నారు.మరోవైపు కాంగ్రెస్ కూడా పుర పీఠాన్ని దక్కించుకొని సత్తా చాటాలన్న పట్టుదలతో ప్రధాన ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను గమనిస్తూ ప్రతి వ్యూహాలతో ముందుకు పోతుంది. రిజర్వేషన్ల ఖరారు గజిబిజిగా మారినప్పటికీ అధికార పార్టీ కావడంతో ఆశావాహుల తాకిడి ఎక్కువగానే ఉంది. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి గురువారంమిర్యాలగూడ చేరుకొని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులతో మున్సిపల్ ఎన్నికల సన్నాహాలపై సుదీర్ఘంగా చర్చించారు.పట్టణంలోని మొత్తం 48వార్డులలో మారిన రిజర్వేషన్ల నేపథ్యంలో పార్టీని నమ్ముకుని పనిచేసే, ప్రజాదారణ కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసే విధివిధానాలపై కూలంకషంగా చర్చించినట్లు సమాచారం.ఎలాగైనా మిర్యాలగూడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి సత్తా చాటాలని వ్యూహరచన చేస్తున్నారు.ఇప్పటికే కొందరు ఆశావాహులు బరిలో ఉంటామంటూ ఆయా వార్డుల్లో ముందస్తు ప్రచారం లో వున్నారు.మరోపక్క సిపి ఎం బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని మూడు స్థానాలలో బరిలో దిగేందుకుముందుకెళ్తున్నట్టు వినికిడి.ఇక బిజెపి స్థానికంగా బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని ముందుకు పోయేందుకు సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. 12 వార్డు స్థానాలు కావాలంటూ బిజెపి ప్రతిపాదించగా, 6ఇస్తామని బిఆర్ఎస్ తేల్చినట్లు ప్రచారం జరుగుతుంది.ఇది ఇలా ఉండగానే బిజెపి అధినాయకత్వం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితులలో బిఆర్ఎస్ తో పొత్తుకు చాన్స్ లేదంటూ ఆదేశించినట్లు బిజెపి నాయకులే కొందరు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒంటరిగానే ఎన్నికల బరిలో నిలిచేందుకు ముందుకుపోతున్నామని బిజెపి నాయకులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోమిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రముఖంగా త్రిముఖ పోటీ ఉండే అవకాశం ఉంది. రాజకీయపక్షాల వాడి వేడి వ్యూహాలతో మిర్యాలగూడ పురపోరు రసవత్తరంగా మారింది.

# కోదాడ యూనిట్ కార్యాలయం గుడిబండకు త్వరలో మార్పు

**నూతనంగా కేటాయించిన స్థలాన్ని పరిశీలన**

**కోదాడ ప్రజలకు రవాణా సేవలు మరింత సులభం**

**ఇన్‌చార్జ్ జిల్లా రవాణా అధికారి ఎస్. జయప్రకాశ్ రెడ్డి**

**కోదాడ రూరల్. జనవరి 22( ప్రజాజ్యోతి )**

కొదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయాన్ని గుడిబండలో కేటాయించిన 2 ఎకరాల నూతన స్థలానికి తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ స్థలాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కొదాడ డివిజన్ ఆర్డీవో, ఎమ్మార్వో సమన్వయంతో రవాణా శాఖకు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ జిల్లా రవాణా అధికారి ఎస్. జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు గుడిబండలోని నూతనంగా కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు రాజా మొహమ్మద్, కె. శ్రీనివాసులు, అసిస్టెంట్ మోటార్ వాహన తనిఖీ అధికారులు సంపత్ గౌడ్, జి.ఆర్. చరణ్





పాల్గొన్నారు. కొదాడ మోటార్ వాహన తనిఖీ అధికారి జిలానీ షేక్ నూతన యూనిట్ కార్యాలయానికి కేటాయించిన భూమి వివరాలను వివరించి, స్థలాన్ని అధికారులకు చూపించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఈ స్థలం అనుకూలంగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం తామర బండలో కొనసాగుతున్న కొదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయం త్వరలోనే గుడిబండకు పూర్తిగా మారనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్పుతో కొదాడ ప్రజలకు రవాణా సేవలు మరింత సులభంగా, సమర్థవంతంగా అందనున్నాయని తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నాంపల్లి,జనవరి,22(ప్రజాజ్యోతి):మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన ఇరిగి యాదయ్య ఇటీవలే మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే..గురువారం గ్రామ ప్రజలు మరియు బహుజన సంఘాలు, బియస్పి సీనియర్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ. 40వేల మరియు 1క్వింటా బియ్యం ఆర్థిక సాయంగా అందజేశారు. కుటుంబానికి, పిల్లల ఉన్నత విద్య విషయమై అన్ని వేళలో అండగా ఉంటామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కాశిపాక పాండు, ఆకులపల్లి నరేష్, ఇరిగి సుధాకర్, అలిశెటి వెంకటేష్, సంపత్, యాదయ్య, వెంకటయ్య, రోశయ్య పాల్గొన్నారు.

# రైతు పక్షానే ప్రభుత్వ అడుగులు రైతు సాగుకు ప్రభుత్వ భరోసా?

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి**

**మునగాల, జనవరి 22 (ప్రజా జ్యోతి):**

వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను మరింత విస్తరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్ఎమ్ఏఎం) కింద మునగాల మండలానికి మంజూరైన వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి మాట్లాడుతూ 2025?26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ కోసం కోదాడ డివిజన్ కు రూ. 1.80 కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. ఇందులో భాగంగా కోదాడ డివిజన్ పరిధిలోని మునగాల మండలానికి రూ. 21 లక్షలు మంజూరు కాగా, దరఖాస్తు చేసుకున్న 23 మంది రైతులకు రూ. 4.50 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను అందజేసినట్లు వెల్లడించారు. మునగాల మండలానికి రెండు గడ్డి కట్టే యంత్రాలు (ఒకటి ఎస్సీ, ఒకటి జనరల్) మంజూరైనట్లు ఆమె తెలిపారు. అలాగే లక్ష రూపాయలకు మించిన యాంత్రికరణ పరికరాలకు దరఖాస్తు చేసుకున్న 12 మంది రైతులకు అవసరమైన ప్రక్రియ పూర్తైన వెంటనే పరికరాల పంపిణీ చేపడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అందించే వ్యవసాయ పరికరాల పంపిణీ కమిటీ నిర్ణయాల మేరకు జరుగుతుందని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్థానికంగా నాణ్యతతో తయారుచేసే విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీని ద్వారా రైతులకు



ప్రయోజనం చేకూరడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. రైతులు వ్యవసాయ సంబంధిత సమస్యలు లేదా ప్రభుత్వ పథకాల అమలులో ఎదురయ్యే ఇబ్బందులను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఈడీఏ ప్రశాంతి, ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈధరావ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, జానకి రెడ్డి, కాసర్ల బోస్, జిల్లేపల్లి శ్రీను, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో సమస్యల పై బిజెపి సమరశంఖం అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం - రాష్ట్ర నాయకుడు సాధినేని శ్రీనివాసరావు

**మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి ):**

మున్సిపాలిటీలో సమస్యలపై బిజెపి సమరశంఖం పూరించింది. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గం ఇంచార్జ్ సాదినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లుగా మిర్యాలగూడ పట్టణంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కోట్లాది రూపాయల నిధులతో పనులు చేపట్టామని అంటున్నప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది అన్నారు. సిసి రోడ్ల నిర్మాణం సక్రమంగా లేవ న్నారు. ప్రధాన మురికి కాలువల్లో పూడిక తీసేవారు లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. అధికారులఅజమాయిషీ లేక నిధులు పక్కదారి పట్టాయి అన్నారు. మున్సిపాలిటీలో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు కావాలన్నా, భవన నిర్మాణాలకు అనుమతులు కావాలన్నా లంచం ఇవ్వందే పని జరగటం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ను నేటికీ లబ్ధిదారులకు అందజేయలేదని,వెంటనే వాటిని పేదలకు అందజేయాలని డిమాండ్ చేశారు. వ్యాపారుల కోసం నిర్మించిన ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ లో నూతన టెండర్లు వేసి అర్హులకుకేటాయించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల సమీపిస్తున్న వేళ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ కాంగ్రెస్ నాయకులు కొత్త డ్రామాకు తెరలేపార న్నారు. డబ్బులు వెదజల్లి గెలిచేందుకు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు సిద్ధమయ్యాయన్నారు. నిజాయితీగా పనిచేసే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్,టూ టౌన్ అధ్యక్షులు బంటు గిరి, వెంకట్ నారాయణ, సీనియర్ నాయకులు బంటు సైదులు, రేపల్లె పురుషోత్తం రెడ్డి, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, సత్య ప్రసాద్, సజ్జల నాగిరెడ్డి, హనుమంత రెడ్డి, భాషా,



ఆశాలత వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి,నాగరాజు,హర్ష, అశోక్,నవీన్ రెడ్డి, రాజిరెడ్డి, పృథ్వి, మధు, సైదమ్మ,ధనలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ టౌన్, జనవరి 22 ( ప్రజా జ్యోతి):కోదాడ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గతంలో అస్తవ్యస్తంగా ఉన్న కోదాడ పట్టణాన్ని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వందల కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి బాట పట్టించామని, పట్టణంలోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశామని గుర్తు చేశారు.అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, కోదాడ పట్టణంలో తట్టెడు మట్టి కూడా పోయలేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. అభివృద్ధి పనులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.ప్రస్తుత ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని గెలిపిస్తే ఆమె ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని విషయం అందరికి తెలిసిందేనని, కోదాడ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత కూడా గతంలో ఉన్న సిబ్బందితోనే పాలన కొనసాగిందని,తాను ఎమ్మెల్యే గా గెలవగానే అప్పటి జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బందిని పెంచి పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో కొత్తగా నియమించిన పారిశుద్ధ్య సిబ్బందిని తొలగించడంతో పట్టణమంతా చెత్తకుప్పలుగా మారి దోమల బెడదతో ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి కాంగ్రెస్ పార్టీ పాలనే కారణమని అన్నారు.ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, సంపేట ఉపేందర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ .. ములకలపల్లి రాములు




కోదాడ టౌన్, జనవరి 22 (ప్రజా జ్యోతి): వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కోదాడ మున్సిపాలిటీ లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు తెలిపారు బుధవారం స్థానిక కోదాడ పట్టణం సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం కర్ణకోటి నవీన్ అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశానికి హాజరై న ములకలపల్లి రాములు మాట్లాడుతూ ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో కలుపుకొని ఎన్నికల బారిలో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు కోదాడ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సిపిఎం బరి లో నిలుస్తుందని ఆయన తెలిపారు పేదల కోసం పేద ప్రజల కోసం అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహించే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని వారన్నారు.ఈ యొక్క సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు మెదరమట్ల వెంకటేశ్వరరావు సిఐటియు నాయకులు వి నారాయణ కోదాడ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు పట్టణ కమిటీ సభ్యులు కుక్కడపు నళిని గొర్రె ముచ్చు మరియన్న నక్క గోపి పాప చారి జంగపల్లి శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సాధన కై ఆమరణ నిరాహార దీక్ష

**ఆలేరు జనవరి 22( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్ల గూడెం రైల్వే గేట్ నుండి పెంబర్తి రైల్వే గేట్ వరకు గల రోడ్డు పునర్నిర్మాణానికి గాను 18 జనవరి 2026 నుండి నేటికీ ఐదవ రోజు నిరాహార దీక్ష కొనసాగుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడంతో శు క్రవారం నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని శివలాల్ తండా గుండ్లగూడెం ,పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాలకు రహదారిగా ఉన్న ఈ రోడ్డు పునర్నిర్మాణం కోసం ఈ దీక్ష చేపడుతున్నానని ఈ రోడ్డుపై ప్రతి వారం పది రోజులకు ఒకసారి ప్రమాదాలు జరుగుతున్న ప్రజాప్రతినిధులుగాని స్థానిక అధికారులు గాని ఎవ్వరూ పట్టించుకోవడం లేదు ఈ నాలుగు గ్రామాల ప్రజలను ఆరు నుండి 7000 మంది ఓటర్లుగా చూస్తున్నారే తప్ప మా గ్రామాలకు రోడ్డును అభివృద్ధి చేయడం లేదు ఎన్నికల సమయంలో మాత్రమే పాలకులు వచ్చి వాళ్ళ పనులు ముగించుకుని వెళ్ళిపోతున్నారు , ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి .ప్రతిరోజు ఈ నాలుగు గ్రామాల నుండి హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలకు పనికి అప్ అండ్ డౌన్ చేసేవాళ్లు దాదాపు 100 మంది యువకులు ఉన్నారు ఎన్ని ప్రమాదాలు జగిన అధచోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నిరసన దీక్ష చేస్తున్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# యూరియా సరఫరాలో ఆన్లైన్ యాప్ బుకింగ్ విధానం ఎత్తివేయాలంటూవ్యవసాయ శాఖ కమిషనర్ కు లింగంగౌడ్వినతి

**మిర్యాలగూడ, జనవరి 22,(ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా యూరియా సరఫరా లో ప్రవేశపెట్టిన యాప్ బుకింగ్ విధానం వల్ల సామాన్య రైతులు



తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆన్లైన్ యాప్ బుకింగ్ విధానం ఎత్తివేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ గురువారం హైదరాబాదులోని వ్యవసాయ శాఖ కమిషనర్ బి.గోపి ని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ టెక్నాలజీ పై అవగాహన లేని రైతులు యాప్ లో బుక్ చేసుకోవడం సాధ్యం కావటం లేదన్నారు.కొంత మంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్ లేక బుకింగ్ చేసుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు యూరియా బుక్ చేసుకుంటే రైతులు ఉన్న గ్రామం కాకుండా 40 నుండి 45 కిలోమీటర్ల చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో యూరియా వచ్చిందని అక్కడికి పోయి తీసుకోమని చెప్తున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రైతులు అనేక తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి - తహసిల్దార్ శ్రీనివాస్

**మిర్యాలగూడ,జనవరి 22,(ప్రజాజ్యోతి)**

:విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక మిర్యాలగూడ తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.గురువారం పట్టణంలోని శాస్త్ర హై స్కూల్ లో జరిగిన స్పోర్ట్స్ హాబ్ కార్యక్రమం లో పాల్గొని ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని మంచి ఉన్నత పదవులను పొంది దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాస్త్ర హైస్కూల్ చైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సింధురెడ్డి, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

**జిల్లా కోఆర్డినేటర్ ఆలేటి కల్పలత**

**ఆలేరు జనవరి 22 (ప్రజా జ్యోతి)**

18 నుంచి 30 సంవత్సరాలు ఉన్న నిరుద్యోగ యువతకు ఉచితంగా కోర్సులలో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడానికి ప్రదం సంస్థ జనగాం జిల్లాలో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కోఆర్డినేటర్ ఆలేటి కల్పలత ఒక ప్రకటన తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ కోర్సులు బైక్ మెకానిక్, ఫోర్ వీలర్ మెకానిక్, హోటల్ మేనేజ్మెంట్, డాటా ఆపరేటింగ్, నర్స్ ట్రైనింగ్ ఈ శిక్షణల్ని ఉచితంగానే ఇవ్వడంతో పాటు భోజన వసతి సదుపాయాలతో పాటు యూనిఫామ్ కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా సర్టిఫికెట్ కూడా అందించబడుతుందన్నారు. కోర్సు బట్టి శిక్షణ కాలము 45 రోజులు 55 రోజులు ఉంటుందన్నారు. ఈ కోర్సులు పొందడానికి పదవ తరగతి పాస్ అయి ఉండవలెను ఆ పైన చదివిన వారు కూడా అర్హులే అన్నారు. ఈ కార్యక్రమానికి ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రథమ సంస్థ యువత కోసం ఇలాంటి శిక్షణలు అందించి యువతకు ఉద్యోగాలు కల్పించి వాళ్ళ భవిష్యత్తుకు బాటలు వేస్తూ దిశా నిర్దేశం చూపిస్తూ మంచి మార్గాన్ని అందిస్తున్న ప్రథమ సంస్థకు అభినం దనలు తెలియజేశారు. డాక్టర్ బి సురేఖ ప్రోగ్రాం ఇన్చార్జి ప్రత్యేక ఆసక్తితో సహకారం అందిస్తున్నారు. ఈ చదవకాశాన్ని యువత సద్వినియోగం పరుచుకోవాలని యువతని ఉద్దేశించి మాట్లాడారు.

# పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

**భూదాన్ పోచంపల్లి, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ తెలిపారు. గురువారం పోచంపల్లి సిపిఎం కార్యాలయంలో జరిగిన మున్సిపల్ పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో బలంగా ఉన్న నాలుగు స్థానాల్లో సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థులను నిలబెడతామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. పీఓబీ జాబితా ద్వారా తొలగించిన ఇండ్లను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.పట్టణంలో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలు సరిగా లేవని విమర్శించారు. చేనేత కార్మికులు సహా పేదలు




ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అభ్యర్థులు ముందుండి పోరాడతారని చెప్పారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, భేతి కమలమ్మ, పొన్నమోని కృష్ణ, వెంకటరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను వినియోగించుకొని క్రీడాకారులు తమ ప్రతిభను కనబరుచుకోవాలి మండల ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, మండల విద్యాధికారి లక్ష్మి



ఆలేరు జనవరి 22 (ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం కప్పును క్రీడలను క్రీడాకారులు వినియోగించుకొని క్రీడాకారులు తమ ప్రతిభను కనబరుచుకోవాలని ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజుపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడలు ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఇక్కడ 6 గ్రామపంచాయతీ నుంచి 90 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మదన్ జోసెఫ్, కవిత ,రీటా, వసంతకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి, రాజేశ్వరరావు ,కృపాకర్, దయాకర్ ,శ్రీనివాస్ ,కాంతారావు ,సంగీత, నజురుద్దీన్, రామచందర్ ,దివాకర్, ఎలేంద్ర తదికలు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభను జయప్రదం చేయాలి



**ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి**

**మునగాల, జనవరి 22 (ప్రజా జ్యోతి):**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో జరగనున్న నేపథ్యంలో, మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మహిళలకు పిలుపునిచ్చారు.గురువారం మునగాల మండలంలోని సుందరయ్య భవన్‌లో ఐద్వా మండల అధ్యక్షురాలు బచ్చలకూర మంగమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ, ఈనెల 25న హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభకు మునగాల మండలం నుంచి ఇంటికో మహిళ, ఊరికో బండి తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతీయ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృత చర్చలు జరుగుతాయని, భవిష్యత్ మహిళా ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్ల ఏర్పాటు, వరకట్న నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు వంటి అనేక హక్కుల సాధన కోసం ఐద్వా మహత్తర పోరాటాలు చేసి విజయాలు సాధించిందని ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు బచ్చలకూర మంగమ్మ, ఎస్కే ఖాజా పాల్గొన్నారు.

# బీజేపీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆలేరు జనవరి 22( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి చేతుల మీదుగా బీజేపీ పట్టణ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొదటి క్యాలెండర్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆలేరు మున్సిపల్ ఎలక్షన్ ఇంచార్జ్ పడాల శ్రీనివాస్‌కు అందజేశారు.పట్టణ అధ్యక్షుడు నందగంగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో పట్టణ, మండల, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఈ క్యాలెండర్ ఉపయోగపడుతుందని తెలిపారు.



# గందమల్ల విద్యార్థులు చేసిన ఆరోపణలపై వివరాలు సేకరించిన సామాజిక కార్యకర్తలు



**తుర్కపల్లి జనవరి 22 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గందమల్ల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాలుగు రోజుల క్రితం 1098 నెంబర్ కు పోన్ చేసి,చేసిన ఫిర్యాదులపైనేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ ఇంతియాజ్,బాలల హక్కుల పరిరక్షణ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్,లుగురువారం గ్రామానికి వెళ్ళి పాఠశాల లో వివరాలు సేకరించారు.ప్రధానోపా ధ్యాయురాలు మరియు పాఠశాల, ఉపాధ్యాయులతో వేరు వేరుగా కలిసి మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికార్లకు వ్రాత పూర్వకంగా అందజేసి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరుతామని వారు తెలిపారు.



# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

కోదాడ రూరల్.జనవరి 22( ప్రజాజ్యోతి) కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నెలకొండపల్లి మండలం కట్టు కాసారం గ్రామానికి చెందిన కొండ్రు వెంకట గురవయ్య భారతమ్మ దంపతులు, వారి కుమారుడు కోడలు సైదేశ్వరరావు భార్గవి దంపతులు ఈ పూజా కార్యక్రమాలను భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయి స్వామి ఆశీస్సులు పొందడంతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ, భక్తుల సహకారంతో ప్రతి గురువారం సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానం మహాదానం అని పేర్కొంటూ, ఈ కార్యక్రమానికి



సహకరిస్తున్న దాతలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరబయ్య, అర్చకులు సాయి శర్మ, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోచంపల్లి మునిసిపల్ సీఎం కప్2025 క్రీడోత్సవాలు ప్రారంభం

భూదాన్ పోచంపల్లి, జనవరి 22 (ప్రజాజ్యోతి)పోచంపల్లి ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్న పోచంపల్లి మునిసిపల్ సీఎం




కప్?2025 క్రీడోత్సవాలను మండల విద్యాధికారి ప్రభాకర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, క్రీడల పీడీ లోకల్ ఇంచార్జి టి. ఉపేందర్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నూతన ముఫ్తి గా సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ఎంపిక



**దేవరకొండ, జనవరి, 22(ప్రజా జ్యోతి )**

దేవరకొండ నియోజకవర్గ ముస్లిం మత పెద్ద గా, నూతన ముఫ్తి గా ఖాతీబ్ - ఏ - ఈదెన్ గా,ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ దేవరకొండ ఈద్గా కమిటీ ఎంపిక చేసింది. ఈ నెల 18 న స్థానిక మక్కా మస్జీద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశంలో ప్రజల అభిష్టం మేరకు ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి పేరును ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ ప్రతిపాదించారు. దింతో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం పలికారు. ప్రజల అభిష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు స్వర్గస్తులైన దేవరకొండ ముఫ్తి హాజ్రత్ మహ్మద్ జావీద్ హుస్సేన్ ఖాస్మి రహ్మతుల్లా అలైహి యొక్క పూర్తి బాధ్యతలు, సేవలు ఇక నుండి ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్, బక్రీద్ వేళా ఈద్గా లో జరిగే ప్రత్యేక ప్రార్ధనలకు నూతన ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సారథ్యం వహిస్తారన్నారనీ తెలిపారు. అనంతరం ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ ఈద్గా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలతో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ, గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జావీద్ అలీ, జనరల్ సెక్రటరీ యండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు జాఫర్ ఖాన్, యండి షబ్బీర్, సెక్రటరీ ఇలియాస్ బాబా, జాయింట్ సెక్రటరీలు ఖైసర్, అఫ్రోజ్, సహాయ కార్యదర్శులు ముజీబ్, సయ్యద్ అజీజ్, సభ్యులు ఖుద్రతుల్లాహ్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, హమీద్, షకీల్, ఖాజ, షఫి, మంజూర్, అడ్వైజరీ కమిటీ సభ్యులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు**



ఆలేరు జనవరి 22 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో నిడిగొండ యాదమ్మ అనారోగ్యంతో మృతి చందగా గురువారం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గ్రామ 8 వ వార్డు సభ్యులు చౌడబోయిన అనిత మహేష్ 2000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇస్తారీ, ఆంజనేయులు ,మధు ,రాజు ,ఆంజనేయులు, నరసయ్య ,అంజయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బండ్రు నర్సింలు నాలుగో వర్ధంతి

**అరుణోదయ సాంస్కృతిక సాంఖ్య రెండు తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క**

**ఆలేరు జనవరి 22( ప్రజా జ్యోతి)**

మావో ఆలోచన విధానం వెలుగులో పీడిత ప్రజల విముక్తి కొరకు భారత విప్లవోద్యమ నిర్మాణ క్రమంలో కామ్రేడు చంద్ర పుల్లారెడ్డి పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, బండ్రు నరసింహులు పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి ఎంతోమంది విప్లవ రాజకీయాల వెలుగులో ముందుకు సాగుతూ అమరులయ్యారని అరుణోదయ సాంస్కృతిక సమైక్య రెండు తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బండ్రు నర్సింలు నాలుగో వర్ధంతి నీ పురస్కరించుకొని ముందుగా స్మారక స్తూపాల వద్ద వారి చిత్రపటాలకు పూలమాలను



వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకోసం కాకుండా పేద ప్రజల కోసం పోరాడారని గుర్తు చేశారు. దోపిడీ పీడన అసమనాథాలు రద్దు కావాలని కోరుతున్నామన్నారు సారా వ్యతిరేక పోరాటం జీతగండ్ల సమ్మె కూలి రేట్ల పెంపు కోసం ప్రజలను ఉద్యమ ప్రధాన నడిపించడంలో అమరవీరులు ఎంతో కృషి చేశారని కృషి చేశారని గుర్తు చేశారు. భూస్వాములకు దొరలకు దోపిడీదారుల ఆగడాలకు వ్యతిరేకంగా నరసింహులు తో పాటు ఎంతోమంది పోరాడార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్చ యాదగిరి, యాకయ్య, రామకృష్ణ విష్ణు ,నారాయణ, శ్రీను, సత్తయ్య ,కిష్టయ్య ,కృష్ణారెడ్డి ,భాస్కర్ రెడ్డి ,రామచంద్రారెడ్డి ,మల్లేష్ రమేష్ పాల్గొన్నారు.

# చేనేత రుణాలను వెంటనే మాఫీ చేయాలి

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య

ఆలేరు జనవరి 22( ప్రజా జ్యోతి)చేనేత రుణాలను వెంటనే మాఫీ చేయాలని కోరుతూ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి షాలువతో ఘనంగా సన్మానించారు . అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర



మాట్లాడుతూ తక్షణమే రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి, జనం టీవీ శంకర్, బీజాన భాస్కర్, రచ్చ హనుమంతు, ఎలగందుల యాదగిరి, చింత కింది సిద్ధులు, గుండ్ల శ్రీనివాస్, పాల్గొన్నారు

# ఆలేరు నూతన కమిషనర్ గా శ్రీనివాస్ రెడ్డి

ఆలేరు జనవరి 22 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా కే శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ సమస్యలు ఏమున్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, జూనియర్ అసిస్టెంట్ ,వార్డ్ ఆఫీసర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందించాలి

## తిమ్మాపురం సర్పంచ్ వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ జనవరి 22(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం బిఎన్,తిమ్మాపురం గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ని ప్రధానోపాధ్యా యులు,రచ్చ మల్లికార్జున్ మరియు ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సర్పంచ్ ని ఆహ్వానించి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు గా మన పాఠశాల,పిల్లలకు



ఆటల పోటీలలో తన సొంత నిధులతో, బహుమతులు అందజేశారని ఇలాంటి సేవాగుణం ఉన్న వారు ఇప్పుడు,మన గ్రామానికి సర్పంచ్ గా రావడం మన గ్రామానికి,మంచి పరిణామం అని అన్నారు.అనంతరం త్వరలో జరగబోయే గణతంత్ర దినోత్సవ,వేడుకలసందర్భంగా జరుగు ఆటల పోటీలను ప్రారంభించిన అనంతరం సర్పంచ్,వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో మౌళికవసతుల విషయంలో,ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు.మా విద్యార్థులకు మంచి బోధన అందించి వారిని ఉన్నత పౌరులుగ,తీర్చిది ద్దాలని ఉపాధ్యా యులు లను కోరారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా విని చదువుకొని మన పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.మరియువిద్యార్థులకు మద్యనబోజనం అందించే వంటశాలను పరిశీలించి వంటచేసేవారితోమాట్లాడుతూ వంట విషయంలో ఎక్కడా రాజీ పడకుండా విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనాన్ని అందించాలని,ప్రభుత్వ మెనుని సక్రమంగా అమలుపరచాలని కోరారు. అవసరమైతే మధ్యాన్నం భోజనం వండే వారికి గ్యాస్ పొయ్యిలను అందిస్తానని అన్నారు.అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించి ప్రభుత్వ మెనూ ప్రకారం గర్భిణీ స్త్రీలకు,చిన్నపిల్లలకు బాలామృతం,కోడి గుడ్లను ఎప్పటికప్పుడు అందించి, మంచి నాణ్యమైన ఆహారం అందించి ఆరోగ్యపరంగా జాగ్రత్తగా చూసుకోవాలని అంగన్వాడీ సిబ్బందిని కోరారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే

**నూతనకల్... జనవరి 22 (ప్రజాజ్యోతి)**

:ప్రజాజ్యోతి దినపత్రిక ప్రచురించిన 2026 క్యాలెండర్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పత్రికా విలువలను కాపాడే వార్తలను రాయాలని ఎమ్మెల్యే కోరారు. ఎలాంటి వ్యక్తిగతమైనా రాజకీయ తావు లేకుండా వార్తా ప్రసారాలు ఉండాలని మీడియా ప్రతినిధులను ఆయన కోరారు. డిజిటల్ మీదియా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో కూడా పత్రికలకు, దిన పత్రికలో ప్రచురించబడే వార్తలకు ఎప్పుడూ ప్రదాన్యత ఉంటుందన్నారు ఆయన. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, సర్పంచు గుగులోతు కృష్ణ నాయక్, బొల్లెపెల్లి సాయి.పార్టీ కార్యకర్తలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# సీతారాంపురంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

**గుండాల, జనవరి 22 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాలి పద్మ వెంకన్న చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాలి పద్మ వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికీ కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్లను అందజేస్తామని తెలిపారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో





రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోరం వెంకటరెడ్డి,ఉప సర్పంచ్ మల్లెపాక సురేష్,వార్డు సభ్యులు మోహన్,శ్రీను,మలిపెద్ది సుమతి,పాల సంఘం చైర్మన్ మలిపెద్ది సోమిరెడ్డి పాల్గొన్నారు.నాయకులు జోగు కుమార్,మచ్చ మల్లారెడ్డి,మల్లిపెద్ది మమతా సురేందర్ రెడ్డి,మొగిలిపాక రామ్ నరసయ్య,వలందాస్ ప్రభాకర్,యూత్ అధ్యక్షుడు మచ్చ శివారెడ్డి,మలిపెద్ది భీమ్ రెడ్డి,మలిపెద్ది రామ్ దయాకర్ రెడ్డి,మచ్చ ప్రభాకర్ రెడ్డి,మొగిలిపాక భాస్కర్,దోమల పాండు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకుంటే ప్రమాదాలు నివారించవచ్చు

## ఎం వి ఐ చంద్రశేఖర్ గౌడ్ ఎస్ వి హైస్కూల్ లో రహదారి సేఫ్టీ ప్రతిజ్ఞ

**మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి ):**

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకుంటే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం మిర్యాలగూడ పట్టణం లోని వాసవి నగర్‌లో ఉన్న ఎస్.వి. మోడల్ హై స్కూల్‌లో విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం,వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలపై ఆయన వివరించారు.పాఠశాల బస్సులో ప్రయాణించే సమయంలోతీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా విద్యార్థులకు సూచనలు చేశారు. స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు క్యూలో నిలబడి నెమ్మదిగా ఎక్కాలని, దిగేటప్పుడు బస్సు పూర్తిగా ఆగిన తర్వాత మాత్రమే దిగాలని తెలిపారు. బస్సు లోపల కూర్చుని ప్రయాణించాలి, కిటికీల నుంచి చేతులు బయట పెట్టకూడదని, డ్రైవర్‌ను గందరగోళానికి గురిచేయ కూడదని సూచించారు. ఈ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలనునివారించవచ్చని తెలిపారు. ఏఎంవిఐ అలీమ్ మాట్లాడుతూ చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదాలను నివారిం చడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్య మన్నారు.పాఠశాలకరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ మాట్లాడుతూవిద్యార్థులు రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరంనిర్వహిస్తామని తెలిపారు.ఈసందర్భంగా విద్యార్థులతో ట్రాఫిక్ నియమాల ంపాటిస్తామని, ప్రమాదాలనునివారించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# గురువారం గుసుల్ షరీఫ్ తో జాన్ పహాడ్ దర్గా ఉర్సు షురూ

### శుక్రవారం గంధం ఊరేగింపు

### శనివారం దీపారాధనతో ముగింపు





పాలకవీడు, జనవరి 22(ప్రజా జ్యోతి):మత సమరస్యానికి ప్రతీకాగా నిలిచిన జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవ వేడుకలు గురువారం తెల్లవారుజామున గుసుల్ షరీఫ్ ప్రారంభమైన్నాయి ఈ వేడుకను మూడు రోజుల పాటి ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. మొదటి రోజు గుసుల్ షరీఫ్, రెండవ రోజు గంధం ఊరేగింపు,మూడవ రోజు పూజలు నిర్వహించి సాయంత్రం వేళ చీకటి పడే సమయానికి దీపారాధన చేసి ఉర్సు వేడుకలను ముగిస్తారు. గురువారం రాత్రి వక్ఫ్ బోర్డు నుండి తెచ్చిన గంధన్ని వక్ఫ్ బోర్డు అధికారులు దర్గాలోని బాబా సమాధులపై ఎక్కించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బుధవారం రాత్రి నుంచే ఫకిర్లు దర్గాకు చేరుకొని రాత్రంతా ఆటపాటలతో భక్తులను ఎంతగానో అలరింపజేశారు.నేడు గంధం ఊరేగింపుహైదరాబాద్ వక్ఫ్ బోర్డు నుండి తెచ్చిన గంధన్ని, ముజావర్లు తెచ్చిన గంధన్ని, దర్గా కాంట్రక్టర్లు తెచ్చిన గంధన్ని దర్గాకు కొంత దూరంలో ఉన్న చందన్ ఖాన్ లో పెట్టి, దర్గా కు వచ్చే ప్రజాప్రతినిధులు అధికారులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ గంధన్ని బిందెలో పెట్టి దర్గా చుట్టుపక్కల గ్రామాలలో గుర్రంపై ఊరేగింపు చేసి దర్గాలోని బాబా సమాధులపై సమర్పిస్తారు.లక్షకు పైగానే హాజరుకానున్న భక్తులు ఉత్సవాలలో ప్రధానమైన ఘట్టం గంధం ఊరేగింపు కావడంతో విశేషం ఉర్సు ఉత్సహాల్లో పాల్గొనేదుకు తెలుగు రాష్ట్రలతోపాటు, వివిధ రాష్ట్రలకు చెందిన భక్తులు హాజరయ్యే అవకాశముందని వక్ఫ్ బోర్డు అధికారులు తెలుపుతూన్నారు.నేడు దర్గా కు మంత్రి ఉత్తమ్మండలంలోని పవిత్ర జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో, ప్రధాన ఘట్టం నేడు జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరు కానున్నారుఅని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు అన్నారు.

## సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యం: మందుల సామేల్

నూతనకల్... జనవరి 22 (ప్రజాజ్యోతి):గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాలను గ్రామాలలోని ప్రజలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఆ



దిశగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు వంటి అనేక సంక్షేమ పథకాలను అందజేస్తూ అన్ని రకాలుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్, సర్పంచులు గుగులోత్ శంకర్ నాయక్, జటంగి నాగలక్ష్మిగణేశ్ యాదవ్, అనంతుల శ్రీనివాస్ గౌడ్, పాండవుల లింగయ్య, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎంపీఓ శశికళ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు భద్రి, మూడ్ మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కర్యాకర్తలు, ఆశావర్కర్లు, కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సంస్కృతి ప్రతిబింబించేలా డైరీ, క్యాలెండర్ తయారి ఎంపిడిఓ విజయకుమారి

**మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి ):**

బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ తయారు చేయబడిందని త్రిపురారం ఎంపిడిఓ విజయకుమారి అన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్రం ఆద్వర్యంలో తయారు చేయబడిన బంజారా ఆఫీషల్స్ డైరీ, క్యాలెండర్ ను గురువారం స్థానిక ఎంపిడిఓకార్యాలయంలో ఆవిష్కరించిప్రసంగించారు.అన్ని వర్గాల



ప్రజలకు ఉపయోగపడేలా కేలండర్ ఉండడంతో పాటు బంజారా గోత్ర నామాలు తయారు చేసి ప్రస్తుత బంజరాల యువతకు వారి ఆచారాలను పరిచయం చేయడంఅభినందనీయం అనిచెప్పారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవినాయక్,ప్రధానోపాధ్యాయులురవికుమార్,మెండే వెంకట్, ఆర్ఐ సైదులు,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,హనుమానాయక్, సైదానాయక్,బాలు నాయక్, మాలోత్ సరోజ,సర్పంచ్లు సైదా నాయక్,వెంకట్రాం నాయక్,బిచ్చు,బైరం లక్ష్మి కృష్ణ,సునీత రమేష్,జయరాం పాల్గొన్నారు.

## కీ. శే గోదేశి సీతమ్మ కు అశ్రునివాళులు

### మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ సూర్యాపేట జిల్లా పెఱిక సంఘం అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు

కోదాడ టౌన్,జనవరి 22 (ప్రజా జ్యోతి):కోదాడ పట్టణానికి చెందిన గోదేశి రామారావు , గోదేశి లక్ష్మణ్ , గోదేశి సత్యనారాయణ మాతృమూర్తి కీ.శే గోదేశి సీతమ్మ మృతి చెందడంతో వారికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేసిన సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు బంధు శ్రీధర్ బాబు, ప్రధాన కార్యదర్శి



పాయిలి వెంకటనారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య,రాష్ట్ర లారీ అసోసియేషన్ అధ్యక్షులు రామేని శ్రీనివాస్, తీపిర్శెట్టి రాజు, పత్తిపాక జనార్ధన్, సముద్రాల రాంబాబు, బచ్చు అశోక్, తూనం కృష్ణ,జిల్లా నాయకులు ముత్తినేని చంద్రశేఖర్, దొంగరి శ్రీనివాసరావు, బచ్చు శ్రీనివాస్, తీపిరిశెట్టి బసవయ్య, యర్రంశెట్టి సైదయ్య, గుండు మధు, వనం నాగేశ్వర్రావు, గన్నా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఆలేరు జనవరి 22 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కందిగడ్డ గ్రామ సమీపంలో కారు బైక్ ను ఢీకొట్టిన ప్రమాదంలో బుధవారం రాత్రి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఆలేరు నుండి జనగాం వైపు వెళ్తున్న వట్టి నితిన్ రెడ్డి (28 ) మహమ్మద్ సీజయిద లను వెనుక నుండి వచ్చి వేగంగా కారు ఢీకొట్టడంతో ఈ ఘటనలో ఇద్దరు సంఘటన స్థలంలోని ప్రాణాలు కోల్పోయారు. కారు నడుపుతున్న వ్యక్తి కర్తాల్ కు చెందిన పవన్ కళ్యాణ్ గా గుర్తించారు. నితిన్ తండ్రి బాల సుధాకర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

పాలకవీడు, జనవరి 22(ప్రజా జ్యోతి):సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పాలకీడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, సర్పంచ్ కవితా కిరణ్, కూరపాటి సత్యనారాయణ,బానోతు రవిలు అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మార్కెట్ డైరెక్టర్ ఎస్ కే బాల సైద, మహిళా కాంగ్రెస్ జ్యోతి, యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్, అంబటి శేషు, మల్లేష్,తాయా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# కోట్ల ప్రచారం..పనులే శూన్యం!

## రూ.200 కోట్ల నిధులపై జీఓలతో స్పష్టత ఇవ్వాలి

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్, జనవరి 22 ( ప్రజా జ్యోతి )**





:చౌటుప్పల్ మున్సిపాలిటీకి రూ.200 కోట్ల నిధులు తెచ్చానన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు అవాస్తవమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు.గురువారం నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత ఎమ్మెల్యే పాలనలో పట్టణ అభివృద్ధి స్థంభించిందన్నారు.తన హయాంలోనే మున్సిపాలిటీకి భారీ నిధులు మంజూరయ్యాయని, వాటినే ఇప్పుడు తానే తెచ్చినట్లు చెప్పుకోవడం రాజకీయ మాయాచారమన్నారు. నిజంగా నిధులు తీసుకొచ్చి ఉంటే జీఓ కాపీలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వంద పడకల ఆసుపత్రి, దోబిఘాట్ పనులను తానే ప్రారంభించానని వాటిని పూర్తి చేయడంలో ప్రస్తుత ఎమ్మెల్యే విఫలమయ్యారని ఆరోపించారు.ఫ్లై ఓవర్ పనుల ఆలస్యంతో చిరు వ్యాపారులు నష్టపోతున్నారని, అమృత్ పథకంలో మంజూరైన రూ.25 కోట్లతో నిర్మించాల్సిన మంచినీటి ట్యాంకులు ఇంకా పూర్తికాలేదన్నారు. బెల్ట్ దుకాణాల బంద్ ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి,గిర్కటి నిరంజన్ గౌడ్,బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, తొర్పునూరి మల్లేష్ గౌడ్, తాండూరి పరమేష్, అత్తర్ పాషా, వాళ్లందాస్ సతీష్, బొంగు మల్లేష్, కొయ్యడ శేఖర్, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ యువత క్రీడల వైపు దృష్టి సారించాలి

### కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్న నేతాజీ యువజన సమాఖ్య

### సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీడీవో ప్రమోద్ కుమార్

సంస్థాన్ నారాయణపురం, జనవరి 22, (ప్రజాజ్యోతి) : యువకులు క్రీడల వైపు దృష్టి సారించాలని సంస్థాన్ నారాయణపురం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య





ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండు రోజులపాటు కబడ్డీ క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ కబడ్డీ క్రీడల పోటీలను గురువారం ఎంపీడీవో ప్రమోద్ కుమార్, వైద్యాధికారి రవీనా తో కలిసి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం గ్రామంలోని యువత నేతాజీ యువజన సమాఖ్యను ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు, క్రీడలు నిర్వహిస్తూ వచ్చారన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడలలో సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపకులు దేశిడి నరేందర్ రెడ్డి, రుద్ర రాములు, పబ్బు మాధవులు, వీరమల్ల బాలరాజు, వీరమల్ల గోపాల్, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, సిపిఐ నాయకులు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, చిలువేరు సంజీవ, పందుల యాదగిరి, సింగపంగా రమేష్, పందుల వెంకటేష్, గడ్డం యాదగిరి, నోముల యాదయ్య, వలిగొండ మాధవ్, క్రీడాకారులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ సీటుపై స్పష్టత కోరుతూ వినతి

**చౌటుప్పల్,జనవరి 22 (ప్రజా జ్యోతి):**



గ్రామ పంచాయతీ సమావేశాల్లో సర్పంచ్ పక్కన ఉపసర్పంచ్‌కు ప్రత్యేకంగా సీటు ఏర్పాటు చేయాలా లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని దండు మల్కాపూరం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఎంపీడీవో ను కోరారు ఈ మేరకు గురువారం ఆయన చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ లేనప్పుడు, ఉపసర్పంచ్ ప్రత్యేకంగా కుర్చీ ఏర్పాటు చేసుకుని కూర్చున్నట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లేదా సంబంధిత నియమ నిబంధనల ప్రకారం ఉపసర్పంచ్‌కు ప్రత్యేక కుర్చీ ఏర్పాటు చేయాల్సిన స్పష్టమైన నిబంధన ఏదైనా ఉన్నట్లయితే, దానికి సంబంధించిన నియమావళి ప్రతిని అందజేయాలని వినతి చేశారు. అదే విధంగా, అటువంటి చట్టపరమైన నిబంధన లేకపోతే, గ్రామ పంచాయతీ సమావేశాల్లో అనవసరమైన వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు అధికారిక మార్గదర్శకాలు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిరంతరం సాధన చేస్తే సాధ్యం కానిది లేదుఆర్డీవో: శ్రీదేవి

చండూరు జనవరి 22(ప్రజా జ్యోతి)విద్యార్థి నిరంతరము సాధన చేస్తూ చదివితే సాధించలేనిది ఏదీ ఉండదని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. గురువారం చండూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేస్తూ కష్టపడి చదవాలని పేర్కొన్నారు. ఆర్డీవో శ్రీదేవి, యాదగిరిరావు చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది.న్యాయవాది బొమ్మరబోయిన వెంకన్న (పాటల వెంకన్న) ప్రేరణాత్మక గీతాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి నలపరాజు సతీష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ శేఖర్, చండూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుఏ. కోటీశ్వర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విజయలక్ష్మి,గంట వెంకన్న, సైదులు,సుధీర్ బాబు,కె వెంకట్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ దుర్గయ్య

**నాంపల్లి,జనవరి,22(ప్రజాజ్యోతి):**

మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కలకొండ దుర్గయ్య స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని గురువారం సందర్శించినారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, పిల్లల హాజరు, పౌష్టికాహార పంపిణీ వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు. పిల్లల పోషకాహార సరఫరా విధానం, నాణ్యత నిర్వహణపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు బాలామృతం ,గుడ్లు పంపిణీ తదితర అంశాలపై ఆరా తీశారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పంచాయతీ కార్యదర్శి నూతన్ కుమార్, ఉప సర్పంచ్ మద్ది రజిత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, వార్డు సభ్యులు నేతల మౌనిక, కలకొండ అరవింద్, జింకల రమ్య, వాడపల్లి లావణ్య, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కాలువ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి



**మునగాల, జులై 22 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ నేతృత్వంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందుకోసం, ఏడో వార్డులో సుమారు రెండు కిలోమీటర్ల పొడవు కలిగిన లిఫ్ట్ కాలువ(కట్టు కాలువ)ను చెరువుకు నీటిని సరఫరా చేసే విధంగా ఉపయోగిస్తున్నారు. అయితే, కాలువ పక్కన పిచ్చి చెట్లు మొలిచి, చెత్తతో కవచం ఏర్పడడం వల్ల కాలువ నిర్వహణలో సమస్యలు ఏర్పడ్డాయి. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కోడాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డికు వినతిపత్రం అందజేయబడింది. వినతిపత్రంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కాలువకు దరి సీసీ నిర్మాణం చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, ఏడవ్ వార్డు మెంబర్ పల్లోజు వసంత్ కుమార్, మరియు వార్డు యువకులు కూడా పాల్గొన్నారు.

# ఐదు రోజుల పని దినాలు అమలు చేయాల్సిందే

## బ్యాంకు ఉద్యోగుల డిమాండ్ ఐదు రోజుల పని దినాల అమలుకై కోదాడలో బ్యాంకు ఉద్యోగుల బైక్ ర్యాలీ

కోదాడ టౌన్, జనవరి 22 ( ప్రజా జ్యోతి):ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. గురువారం సాయంత్రం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




(ఎస్ బి ఐ) ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, వెంకటరత్నం, ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్ రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.



# మద్యం షాపులు బంద్ చేయించిన కాంగ్రెస్ నేతలు

**మా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పినట్టుగా నడపాలి**

**లేదంటే షాపులు నడిచేది లేదు..**

**కాంగ్రెస్ నేతల హెచ్చరికలు మధ్యాహ్నం 1గంటకు మద్యం షాపులు, సాయంత్రం 6 గంటలకు సిట్టింగ్ రూములు ఓపెన్ చేయాలి**

**సంస్థాన్ నారాయణపురంలో మద్యం షాపులను బలవంతంగా బంద్ చేసిన కాంగ్రెస్ నేతలు**






సంస్థాన్ నారాయణపురం, జనవరి 22, (ప్రజాజ్యోతి) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం మద్యం షాపులను మధ్యాహ్నం ఒకటి గంటలకు, సిట్టింగ్ రూములను సాయంత్రం 6 గంటలకు ఓపెన్ చేయాలని లేదంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని కాంగ్రెస్ నేతలు మద్యం షాపుల నిర్వాహకులను హెచ్చరించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం మద్యం షాపులు, సిట్టింగ్ రూములను 11 గంటలకు ప్రారంభించి నడిపిస్తున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు షాపుల వద్దకు వెళ్లి మా ఎమ్మెల్యే చెప్పినట్టుగా సమయపాలన పాటిస్తేనే షాపులను నడవనిస్తామని లేదంటే నడపనిచ్చేది లేదని షాపుల నిర్వాహకులను హెచ్చరించారు. బలవంతంగా షాపులను మూసివేశారు. ఈ సందర్భంగా షాపుల నిర్వాహకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్పిన సమయానికి మద్యం షాపులను ఓపెన్ చేస్తే నష్టాలు వస్తున్నాయని మా యజమానులు చెప్పారని కాంగ్రెస్ నేతలకు వివరించారు. ఆప్కారి శాఖ అధికారులు సైతం షాపులను 10 గంటలకే ప్రారంభించాలని ఇక్కడికి వచ్చి చెప్పారని వివరించారు. అయినా కాంగ్రెస్ నేతలు వారి మాటలను పట్టించుకోకుండా మేము చెప్పినట్లుగానే నడపాలని షట్టర్లను స్వయంగా మూసివేశారు. దీంతో చేసేది లేక షాపు నిర్వాహకులు యజమానులకు వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, చిలువేరు శంకర్, ఉప్పల వెంకటేష్, చిలుకూరి శీను, గునిగంటి రాజు, కొండ నవీన్, ఈసం శివకుమార్, సాదిక్ కొరైసి, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి

## ఎంవీఐలు శ్రీనివాసులు రాజ్ మహమ్మద్

కోదాడ టౌన్, జనవరి 22 (ప్రజా జ్యోతి): రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కేఆర్‌ఆర్ కళాశాలలో సర్పంచులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారులు (ఎంవీఐ) శ్రీనివాసులు, రాజ్ మహమ్మద్ లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని కోరారు. రవాణా శాఖ చట్టాలు, ట్రాఫిక్ నిబంధనల పట్ల గ్రామాల్లోని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై యువతను చైతన్యపరచాలన్నారు. గ్రామ సభల ద్వారా రోడ్డు భద్రతపై చర్చించాలని వారు కోరారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంలో సర్పంచులు చొరవ చూపాలని సూచించారు. రోడ్డు ప్రమాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది మరియు సర్పంచులు పాల్గొన్నారు.



# .మైనర్లు బైక్స్ నడుపకూడదు

## జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ

ఆలేరు జనవరి 22 (ప్రజా జ్యోతి)
మైనర్ తీరని బాలబాలికలు ద్విచక్రవాహనాలు నడపకూడదని జిల్లా రవాణా అధికారి శ్రీ సాయికృష్ణ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఏ.ఎన్.ఆర్. గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మైనర్లు



వాహనాలు నడిపితే వారిపై అలాగే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవు అంటూ హెచ్చరిక చేశారు. రోడ్డు నియమాలు అందరూ కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్టు పెట్టుకోకుండా, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. అధిక వేగం, ముందున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయడం వంటి తొందరపాటు వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. విద్యార్థులు, యువతీయువకులు, తల్లిదండ్రులు రోడ్డు నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణాలు చేయాలని సూచించారు. విద్యార్థులందరితో రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, ఆలేరు ఎస్సై వినయ్, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, ఎవరెస్ట్ హైస్కూలు కరస్పాండెంట్ మిట్టపల్లి విజయ్ కుమార్ వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి



**నాంపల్లి, జనవరి,22(ప్రజా జ్యోతి):**

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో నాంపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలి. వేగ పరిమితులకు లోబడి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కాలం మారిన చెరగని అనుబంధం

### చిన్ననాటి మిత్రుడి తల్లి మృతికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

**తుంగతుర్తి, జనవరి 22,(ప్రజా జ్యోతి)**

:చిన్ననాటి మిత్రుడి తల్లి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి స్నేహితులు ముందుకొచ్చారు. బాల్యంనాటి అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, కష్టసమయంలో మిత్రుడికి అండగా నిలవాలనే ఉద్దేశంతో స్నేహితులంతా కలిసి ఆర్థిక సహాయం అందించారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన వేములకొండ యాదగిరి మాతృమూర్తి అనారోగ్యంతో మృతిచెందడంతో తమతో చిన్ననాటి నుండి కలిసి చదువుకున్న తమ స్నేహితుడు, అతని కుటుంబానికి ధైర్యంగా నిలబడేందుకు చేయి చేయి కలిపి రూ.15 వేల రూపాయలను జమ చేసి గురువారం తమ మిత్రుడికి అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబానికి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. కష్టసమయంలోనూ మానవత్వం, స్నేహబంధాల విలువను చాటిన ఈ ఘటన గ్రామస్తులు, స్థానికుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పుట్టెడు దుఃఖంలో ఉన్న మాకు మా కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని కల్పించిన చిన్ననాటి కృతజ్ఞతలు తెలిపారు. సహాయం చేసిన వారిలో జడ



రమేష్ ,జక్కి వెంకన్న , బుర్ర నాగలక్ష్మి,కుంట్ల శ్రీనివాస్ రెడ్డి ,పచ్చటి ప్రవీణ్, బదుగుల లింగయ్య ,కనుకు నరసింహస్వామి, భూపతి కృష్ణ , గిలకత్తుల సైదులు,బొల్లెద్దు రమేష్ ,చిన్నూరు మధు ,కుర్ర నాగరాజు, కొక్కు కోటి, బుర్ర సైదులు,బనావత్ నాగేష్, గుండ గాని యాకస్వామి, పాలబిందెల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే అందించాలి-సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నిడమనూరు,జనవరి22(ప్రజాజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. గురువారం పెండింగ్ వేతనాల కోసం





నిడమనూరు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ ను ఎన్నికల్లో కొత్తగా గెలిచిన సర్పంచులు తమకు నచ్చిని వారిని తొలగిస్తామని వేధింపులకు గురి చేస్తున్నారని వీటిని ఆపేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న పంచాయతీ కార్యదర్శులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నిడమనూర్ మండలంలో గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. సంవత్సరాల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాల్సిన సర్పంచులే గెలవగానే తొలగిస్తామని వేధించడం బెదిరించడం ఏరకమైన న్యాయమని ప్రశ్నించారు. సర్పంచులు పంచాయితీ పాలన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఇప్పటికే కొన్ని మండలాలలో అనేక గ్రామపంచాయతీలో ఇలాంటి ఘటనలు యూనియన్ దృష్టికి వచ్చాయని దీని నివారించడం కోసం జిల్లా కలెక్టర్ , డిపిఓ కార్మికులను తొలగించకుండా వేధించకుండా సర్కులర్ ద్వారా తగిన ఆదేశాలను జారీ చేయాలని లేకపోతే జనవరి27న కలెక్టరేట్ ధర్నా అప్పటికి స్పందించకపోతే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ కోమాండ్ల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరు కోటేష్, ఆకారపు నరేష్,నల్లబోతు సోమయ్య మల్లి కంటి చంద్రశేఖర్, వెంపటి మహేష్, క్రాంతి, సత్యనారాయణ, ఇంజమూరి ఉదయ్, పోలేకోటి, శేఖర్,కొండేటి వంశీ, పోలేపల్లికృష్ణ, వెంకటమ్మ, సైదమ్మ, మేరమ్మ, రాములు, సైదమ్మ, తదితరులు, పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులు భాగస్వామి కావాలి

### ప్రమాదాల నివారణకు విద్యార్థులు అంబాసిడర్స్ గా ఉండాలి
### విద్యార్థులకు అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం
### తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి-జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

హుజూర్ నగర్, (ప్రజా జ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులు భాగస్వామి కావాలనీ జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ కోరారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలో గ్రీన్ ఉడ్ పాఠశాల నందు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ పాల్గొని విద్యార్థుల నిర్దేశించి ఉద్దేశించి మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, , అంబాసిడర్స్ గా ఉండాలి. తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత గురించి, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు తెలియజేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాద మరణాల నివారణ ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి, ప్రస్తుత సమాజంలో దేశరక్షణలో కంటే రోడ్డు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడేవారు ఎక్కువగా ఉన్నారు. దేశంలో సంవత్సరానికి 5 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీటిల్లో 1.5 లక్షల పైగా పౌరులు మరణిస్తున్నారు. 4 లక్షల వరకు క్షతగాత్రులు అవుతున్నారు. తెలంగాణా రాష్ట్రంలో సంవత్సరానికి సగటున 7 వేల మందికి పైగా పౌరులు ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారన్నారు. ఈ ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ, రాష్ట్ర డిజిపి అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించారన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల ప్రజలకు, విద్యార్థులకు, వాహనదారులకు విస్తృతంగా అవగాహన




కల్పించారు. వాహనదారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవి అని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి అని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరించాలి, కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి. మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతగా ఉంటాం, రోడ్డు భద్రత నియమ నిభందనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో రోడ్డు భద్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా అభద్రతాభావంలో ఉన్న వారికి త్వరగా పోలీస్ సేవలు అందుతాయని, ఎవ్వరూ కూడా పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ మోహన్ బాబు, పాఠశాల యాజమాన్యం ఛైర్మన్ మర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు యువత పాల్గొన్నారు.

# బీబీనగర్ లో 5వ వార్డ్ పర్యటించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్



**బీబీనగర్,జనవరి 22(ప్రజాజ్యోతి )**

బీబీనగర్ మండల కేంద్రంలోని 5వ వార్డులో ఈరోజు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు వార్డులోని వీధుల్లో తిరుగుతూ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువలను ఆయన స్వయంగా పరిశీలించారు. కాలువల్లో పూడిక పేరుకుపోయి నీరు నిలిచిపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాశం కవిత మహిపాల్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన రాముని గుండ్ల సర్పంచ్ గోపి నాయక్

**బీబీనగర్, జనవరి 22(ప్రజాజ్యోతి)**

హైదరాబాద్ లోని గురువారం రోజున భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కారించిన రామునిగుండ్ల గ్రామ సర్పంచ్ బానోత్ గోపినాయక్,గ్రామములో ఉన్న డ్రైనేజీ,సీసీ రోడ్డు, మంచినీటి ట్యాంక్ పైపులు, వాటర్ ఫిల్టర్ ఇవ్వాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే బడ్జెట్ లో డ్రైనేజి సీసీ రోడ్డుకు



బడ్జెట్ కేటా ఇస్తానని హామీ ఇచ్చారు. గిరిజన తండాలను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ బానోతు శ్రావణి శ్రీనివాస్,వార్డు సభ్యులు బానోతు రవి నాయక్, భూక్యా సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి షెడ్డు నిర్మాణ శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

బీబీనగర్,జనవరి 22(ప్రజాజ్యోతి )బీబీనగర్ మండల కేంద్రంలో ఈరోజు 1వ వార్డులో శ్రీ గణేశ యూత్ ఆధ్వర్యంలొ ప్రతి సంవత్సరం నిర్వహించే గణేష్ నవరాత్రోత్సవాల కోసం శాశ్వతంగా షెడ్డు నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ,మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల అంజనేయులు గౌడ్ ,మండల కోఅప్షన్ సభ్యులు ఎం.డి అక్బర్ ,ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి ,మాజి ఉపసర్పంచ్ ఎం.డి దస్తగిరి,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవి ,కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్ ,పంజాల ప్రవీణ్ గౌడ్ ,పాశం మహిపాల్ ,రొడ్డ యమున ,మంగ అశోక్ ,కట్ట వినోద్ ,సోమ శివకుమార్ ,నెల్లుట్ల శ్రీశైలం ,పిట్టల శ్యామల శ్రీనివాస్ ,బర్రె సుదర్శన్ ,గుంటిపల్లి లక్ష్మీనారాయణ ,సుదర్శన్ ,మరి శంకర్ ,రొడ్డ శ్రీను, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ ,ఎలుగుల నరేందర్ ,దెవరుప్పల శ్రీదర్ ,యూత్ కాంగ్రెస్



టౌన్ అద్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్ ,కాసుల సాయి గౌడ్ ,పంజాల సదానంద్ గౌడ్ ,పంజాల వేణు గౌడ్,ఎం.డి అస్లాం ,ఎం.డి జహంగీర్ ,అకుల భరత్ , యూత్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్.. ఇదే ప్రధాని విజన్: గవర్నర్ జిష్ణుదేవ్

**హైదరాబాద్**

ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా మార్చాలని విజన్‌గా పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మఅన్నారు.



గురువారం సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడారు గవర్నర్. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఆటలు కేవలం మెడల్స్ కోసమే కాదని.. దేశ ఆత్మవిశ్వాసాన్ని ప్రపం చానికి చూపేందుకు స్పోర్ట్స్ ఒక శక్తిమంతమైన మార్గమని గవర్నర్ వివరించారు. స్వచ్ఛ భారత్ ఒక ఉద్యమంగా మారిందని, యోగాను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లినట్లు తెలిపారాయన. ప్రధాని మోదీ పాలసీలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంలో ఆయన నాయకత్వ సామర్థ్యం అద్భుతమైనదని కొనియాడారు జిష్ణుదేవ్ వర్మ. ఈశాన్య రాష్ట్రాల నుంచి అన్ని మెడల్స్ వస్తాయని ఊహించలేదని, త్రిపుర నుంచి ఒలింపిక్స్‌కు పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ మంత్రి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకా రులు, క్రీడా ప్రేమికులు ఇంత స్థాయిలో పాల్గొనడం సంతోషకరమని గవర్నర్ అభివర్ణించారు. క్రీడలు ప్రజలకు ఎన్నో నేర్పుతాయన్నారు. ఇది వికసిత్ భారత్ కోసం వేసే ముందడుగు అని.. 'స్వస్థ్ భారత్, శ్రేష్ఠ భారత్'కు ఇది తొలి అడుగు అని గవర్నర్ ఉద్ఘాటించారు.

# లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి

**హైదరాబాద్,**

జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.

# ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

**ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి**

**మావోయిస్టుల ఏరివేత ముమ్మరం**

**సారండా అడవుల్లో భద్రతా దళాల వేట**

**2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం**

**హైదరాబాద్,**

ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్?లో 15 మంది మావోయిస్టులు హతమ య్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయు క్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావో యిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాం తంలో కూంబింగ్ కొనసాగుతోంది. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మా ర్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్‌లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు. మృతుల గుర్తిం పు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయి స్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.